ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:13.04.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజాస్వామ్య నిర్మాణంలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుంచి నాలుగు రోజుల పాటు గుజరాత్, మహారాష్ట్రలలో పర్యటిస్తారు.

3. జలియన్ వాలా బాగ్ అమరవీరులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా ఈరోజు నివాళులర్పించారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తో తలపడుతుంది.

------------------------------

**PM-NARI SHAKTI SAMMELAN**

ప్రజాస్వామ్య నిర్మాణంలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్'ను ఉద్దేశించి ప్రసంగిస్తూ మోదీ... మహిళల భాగస్వామ్యం దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని, దేశ నారీ శక్తి అపారమైన కృషి చేసిందని, వారి రిజర్వేషన్ల అమలుపై చర్చించేందుకు ఈ నెల 16 నుండి పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమవుతుందని తెలిపారు.

**Byte - Narendra Modi**

మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి మాట్లాడుతూ... 'నారీ శక్తి వందన్

అధినియం' మహిళా సాధికారత, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని నిర్ధారిస్తుందన్నారు. భారతీయ మహిళలు అంతర్జాతీయ వేదికలపై సరికొత్త గుర్తింపును పొందుతున్నారని, ప్రధానమంత్రి మోదీ దృఢ సంకల్పం వల్లే ఈ మార్పు వాస్తవ రూపం దాల్చిందని మంత్రి అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం వైపు వెళ్లే మార్గం మహిళా సాధికారత ద్వారానే సుగమం అవుతుందని ఆమె చెప్పారు.

NSD

**PREZ-VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుంచి నాలుగు రోజుల పాటు గుజరాత్, మహారాష్ట్రలలో పర్యటిస్తారు. రాష్ట్రపతి ఈరోజు రాజ్‌కోట్ ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవానికి హాజరవుతారు. రేపు, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గాంధీనగర్‌లోని లోక్ భవన్‌లో జరిగే 'సామాజిక సమరసత మహోత్సవం'లో పాల్గొంటారు. గాంధీనగర్‌లోని రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీ ఐదవ స్నాతకోత్సవానికి కూడా రాష్ట్రపతి హాజరవుతారు.

బుధవారం, రాష్ట్రపతి నాగ్‌పూర్ ఎయిమ్స్ రెండవ స్నాతకోత్సవానికి హాజరవుతారు. అనంతరం నాగ్‌పూర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ లో జరిగే 78వ బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీల వీడ్కోలు సమావేశంలో పాల్గొంటారు. ఈ నెల 16వ తేదీన, వార్ధాలోని మహాత్మా గాంధీ అంతర్జాతీయ హిందీ విశ్వవిద్యాలయం ఆరో స్నాతకోత్సవ వేడుకకు ముర్ము హాజరవుతారు.

NSD

**RAJNATH SANSAD KHEL MAHAKUMBH**

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు లక్నోలో 'సంసద్ ఖేల్ మహాకుంభ్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. లక్నోలోని కేడీ సింగ్ బాబు స్టేడియంలో ఈ మూడు రోజుల వేడుకను నిర్వహిస్తున్నారు. ఈ మహాకుంభ్‌లో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, తైక్వాండో, బాస్కెట్‌బాల్, హాకీ, బాక్సింగ్ వంటి పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. వీటితో పాటు మల్లఖాంబ్, యోగా వంటి సంప్రదాయ క్రీడల ప్రదర్శనలు కూడా ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. సుమారు 2,400 మంది క్రీడాకారులు ఈ ఈవెంట్‌లో పాల్గొని తమ క్రీడానైపుణ్యాన్ని

ప్రదర్శిస్తారు. ఈ పోటీలను రెండు దశల్లో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈనెల 13 నుండి 15 వరకు జరిగే ప్రధాన మహాకుంభ్‌లో తమ ప్రతిభను చాటుకుంటారు.

NSD

**PM - PETER MAGYAR**

హంగేరీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన పీటర్ మాగ్యార్, టిస్జా పార్టీకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అభినందనలు తెలిపారు. భారత్, హంగేరీ దేశాల స్నేహం, ఉమ్మడి విలువలు, పరస్పర గౌరవంతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి, అలాగే కీలకమైన భారత్-ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి పీటర్ మాగ్యార్‌తో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు ప్రధానమంత్రి తెలిపారు.

NSD

**PREZ-JALLIANWALA BAGH**

1919లో ఇదే రోజున జలియన్ వాలా బాగ్‌లో అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నివాళులర్పించారు. ఈ సంఘటన దేశప్రజలలో సరికొత్త చైతన్యాన్ని నింపిందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. దేశం వారి పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందని రాష్ట్రపతి అన్నారు. వారి దేశభక్తి ప్రతి ఒక్కరూ అంకితభావంతో, విధేయతతో దేశ సేవలో ముందుకు సాగడానికి స్ఫూర్తినిస్తుందని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

**PM, HM- JALLIANWALA BAGH**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షా ఈరోజు జలియన్ వాలా బాగ్ అమరవీరులకు నివాళులర్పించారు. అమరవీరుల త్యాగం ప్రజలకు అచంచలమైన స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. వారు ప్రదర్శించిన ధైర్యం, సంకల్పం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవప్రదమైన విలువలను కాపాడటానికి భావి తరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

1919లో ఇదే రోజున శాంతియుతంగా సమావేశమైన నిరాయుధులైన ప్రజలపై తూటాల వర్షం కురిపించినప్పుడు, క్రూరమైన బ్రిటీష్ పాలకుల అమానవీయత - జలియన్ వాలా బాగ్‌లో బహిర్గతమైందని కేంద్ర హోంమంత్రి అమిష్ షా అన్నారు. ఈ చర్య దేశం మొత్తాన్ని కదిలించిందని, భగత్ సింగ్, ఉద్ధమ్ సింగ్ వంటి విప్లవకారుల హృదయాలలో స్వాతంత్ర్య కాంక్షను మరింత రగిల్చిందని గుర్తుచేశారు.

NSD

**RAJNATH - JALLIANWALA BAGH**

జలియన్ వాలా బాగ్ ఊచకోతలో ప్రాణాలు అర్పించిన వారందరికీ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. వారి త్యాగం స్వాతంత్ర్య పోరాటంలో ఒక నిర్ణయాత్మక ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు. న్యాయం, ఆత్మగౌరవం కోసం నిలబడటానికి వారి ధైర్యం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని రాజ్ నాథ్ సింగ్ కొనియాడారు.

NSD

**SIACHEN DAY**

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధక్షేత్రమైన లడఖ్‌లోని సియాచిన్‌ను రక్షించే క్రమంలో ప్రాణత్యాగం చేసిన వీరజవాన్లకు భారత వైమానిక దళం, భారత సైన్యం ఈరోజు నివాళులర్పించాయి. 1984లో ఇదే రోజున 'ఆపరేషన్ మేఘదూత్' ప్రారంభించబడింది. ఉత్తర లడఖ్ ప్రాంతంలోని ఎత్తైన శిఖరాలను స్వాధీనం చేసుకోవడానికి భారత సైన్యం, వైమానిక దళం సియాచిన్ గ్లేసియర్ వైపు దూసుకెళ్లాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా భారత వైమానిక దళం సైనికులను విమానాల ద్వారా తరలించి మంచు శిఖరాలపైకి చేర్చింది. అత్యంత కఠినమైన భూభాగాలు, వాతావరణ పరిస్థితులలో ప్రదర్శించిన పరాక్రమం, సహనం, కార్యాచరణ నైపుణ్యాన్ని తాము గౌరవిస్తున్నామని సోషల్ మీడియా పోస్ట్‌లో భారత వైమానిక దళం పేర్కొంది.

NSD

**ASHA BHOSLE**

ప్రముఖ సినీ నేపథ్య గాయని ఆశా భోంస్లే అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం 4 గంటలకు ముంబైలోని శివాజీ పార్క్ లో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తారు. 92 ఏళ్ల ఆశా భోంస్లే నిన్న

ముంబైలోని ఒక ఆసుపత్రిలో మరణించారు. అభిమానులు 'ఆశాతాయీ' అని పిలుచుకునే ఈ లెజెండరీ సింగర్, పద్మ విభూషణ్, మహారాష్ట్ర భూషణ్ అవార్డులను అందుకున్నారు.

NSD

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

కాగా నిన్న రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ పై 18 పరుగుల తేడాతో విజయం సాధించింది.

NSD

**IMD-WEATHER**

సౌరాష్ట్ర, కచ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో ఈరోజు బలమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, కేరళ, మాహే, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాల్లో వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని పేర్కొంది. వాయువ్య భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఈరోజు నుండి ఈ నెల 18వ తేదీ వరకు క్రమంగా 6 నుండి 8 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది.

NSD

**NEELAM DP-I 13.04.2026**

**DAY PM-NARI SHAKTI (EARLY)**

Prime Minister Narendra Modi has stressed on the need to provide reservation for women in the democratic structure. Addressing the Nari Shakti Vandan Sammelan in New Delhi today, Mr Modi said that women’s participation strengthens the countrys democracy'. He said, India's Nari Shakti has made immense contributions and a special session of

Parliament's budget session is going to be held from 16th of this month.

(**Byte - Narendra Modi)**

Speaking on the occasion, Women and Child Development Minister Annapurna Devi said that the Nari Shakti Vandan Adhiniyam ensures women's empowerment, self-respect, and democratic participation. She stated that today, the daughters of the country are becoming the flag bearers of the nation’s development journey. The Minister added that with the vision of women-led development, Indian women are establishing a new identity on the global stage. Mrs Devi further said that although many efforts have been made over the past three decades, it is due to the firm resolve of the Prime Minister Modi that this transformation has been turned into reality. She also emphasized that the path to a developed India by 2047 will be paved through the empowerment of women.

**(Byte - Annapurna Devi)**

on the occasion, Delhi Chief Minister Rekha Gupta said that Prime Minister Narendra Modi is continuously working to take the country forward. She stated that women in India have witnessed a long journey of struggle to achieve respect and equal rights within their own country. Ms Gupta said that today India is entering an era of Beti Bachao, Beti Padhao, and Beti Badhao. She added that the Prime Minister has framed all policies and schemes by keeping women at the center of the family. The Chief Minister further said that today, through crores of Jan Dhan accounts, women are being connected to the mainstream of the nation.

**(Byte - REKHA GUPTA)**

**<><>AKSHIT/PHONE/DIPENDRA/1156**

**SHUKLA DP-I 13.04.2026**

**PREZ-JALLIANWALA BAGH**

President Droupadi Murmu today paid tributes to the freedom fighters who were martyred at Jallianwala Bagh on this day in 1919. In a social media post, President Murmu said that this incident instilled a new consciousness and firm resolve for freedom among the countrymen. The President said that the nation will always remain grateful to them. She expressed confidence that their spirit of patriotism will continue to inspire everyone to move forward on the path of national service with dedication and loyalty.

**AKSHIT/0913**

**NEELAM DP-I 13.04.2026**

**PM, HM- JALLIANWALA BAGH**

Prime Minister Narendra Modi and Home Minister Amit Shah today paid tributes to the brave martyrs of Jallianwala Bagh. In a social media post, Mr Modi highlighted that their sacrifice serves as a powerful reminder of the unyielding spirit of the people. The Prime Minister noted that the courage and unwavering resolve they demonstrated continues to inspire future generations to stand guard over the values of freedom, justice, and dignity. In a social media post, Home Minister Shah said that on this day in 1919, the inhuman face of the cruel British regime was exposed at Jallianwala Bagh, when bullets were rained upon the unarmed countrymen who were holding a peaceful gathering. He noted that this heinous act shook the entire nation and further ignited the flame of freedom in the hearts of revolutionaries like Bhagat Singh and Udham Singh. Mr Shah further described the incident as the historic turning point from which the spirit of revolution gained even greater momentum in the Indian freedom struggle.

**VISHNU/1011 HRS**

**NEELAM DP-I 13.04.2026**

**RAJNATH - JALLIANWALA BAGH**

Defence Minister Rajnath Singh today paid tributes to all those people who sacrificed their lives in the Jallianwala Bagh massacre on this day in 1919. In a social media post, Mr Singh said, their sacrifice remains a defining moment in India's freedom struggle, awakening the nation's collective conscience. He said, their courage continues to inspire generations to stand for justice, dignity and self-respect.

**<><>DIPENDRA/1103**

**SHUKLA :: GOPAL MP-I 13.04.2026**

**RAJNATH SANSAD KHEL MAHAKUMBH**

Defence Minister Rajnath Singh will inaugurate the Sansad Khel MahaKumbh event in his parliamentary constituency Lucknow today morning. The three-day event is being organised that KD Singh Babu stadium in Lucknow. The Maha Kumbh will feature competitions such as athletics, football, volleyball, kabaddi, taekwondo, basketball, hockey, and boxing. Demonstrations of traditional sports such as mallakhamb, kalaripayattu, and yoga will also be highlights. About 2400 players will participate in this event and showcase their sporting talent. According to the administration, the competition is being held in two phases. In the first

phase, junior and senior category competitions were held in the five assembly constituencies of the Lucknow that is Lucknow Central, East, North, West, and Cantt. In the second phase, the winning players of these competitions will showcase their talent in the main Mahakumbh from 13th to 15th April.

**SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0720**

**NEELAM DP-I 13.04.2026**

**PM - PETER MAGYAR**

Prime Minister Narendra Modi today congratulated Péter Magyar and the Tisza Party on their resounding election victory. In a social media post, Mr Modi said, India and Hungary are bound by deep-rooted friendship, shared values and enduring mutual respect. The Prime Minister said that he is looking forward to working closely with Péter Magyar to further strengthen the bilateral cooperation and to advance the vital India-EU Strategic Partnership for the shared prosperity and well-being of the peoples of both countries.

**<><>DIPENDRA/1138**

**SHUKLA MP-I 13.04.2026**

**REV. PREZ-VISIT**

President Droupadi Murmu will be on a four-day visit to Gujarat and Maharashtra beginning today. The President will attend the first convocation ceremony of AIIMS Rajkot in Gujarat today. On this occasion, around 50 students from the first batch of AIIMS Rajkot will be awarded degrees. A report:

**(V/C- MAYUR SOLANKI)**

**"*President Droupadi Murmu will attend the first convocation ceremony of All India Institute of Medical Sciences- AIIMS Rajkot this afternoon. she will participate in the 'Samajik Samarasata Mahotsav' at Lok Bhavan, Gandhinagar tomorrow to mark the birth anniversary of Dr. B.R. Ambedkar. On the same day, the President will also attend the fifth convocation ceremony of the Rashtriya Raksha University in Gandhinagar. MAYUR SOLANKI, AKASHVANI NEWS, AHMEDABAD.*"**

On Wednesday, the President will attend the second convocation ceremony of AIIMS Nagpur and later will be present at the valediction ceremony of the 78th batch of Indian Revenue Service (Income Tax) Officer Trainees at the National Academy of Direct Taxes, Nagpur. On the

16th of this month, President Murmu will attend the sixth convocation ceremony of Mahatma Gandhi Antarrashtriya Hindi Vishwavidyalaya at Wardha.

**MAYUR SOLANKI/AHMEDABAD/MAIL/**CB/**PRIYA/0735**

**NEELAM DP-I 13.04.2026**

**SIACHEN DAY**

On Siachen Day, the Indian Air Force and Indian Army today paid tribute to bravehearts who have sacrificed their lives in defending the world's highest battlefield, Siachen in Ladakh. The operation Meghdoot was launched on this day in 1984, when the Indian Army and Indian Air Force advanced to the Siachen glacier to secure the heights dominating the Northern Ladakh region. The operation involved the airlifting of Indian Army soldiers by the Indian Air Force and dropping them on the glacial peaks. In a social media post, the Indian Air Force said that it honoured the legacy of valour, endurance and operational excellence in the harshest of terrains and weather conditions. It said, from strategic airlift and logistics support, to casualty evacuation in extreme high-altitude conditions, the Indian Air Force continues to sustain operational readiness in the Siachen sector. The Indian Army Northern Command also paid tributes to the forces guarding Siachen. It said, the Northern Command honours the unwavering courage and commitment of every braveheart who is steadfastly guarding the icy heights.

**<><>DIPENDRA/1048**

**NEELAM DP-II 13.04.2026**

**DAY IPL**

In IPL Cricket, Sunrisers Hyderabad will take on Rajasthan Royals at the Rajiv Gandhi International Stadium in Hyderabad today. The match will begin at 7:30 PM. Earlier, Royal Challengers Bengaluru defeated Mumbai Indians by 18 runs in a league-stage match at the Wankhede Stadium in Mumbai last night. Chasing a huge target of 241 runs set by the RCB, the Mumbai Indian managed to score only 222 runs at the loss of 5 wickets. In another match yesterday, Gujarat Titans defeated Lucknow Super Giants by 7 wickets at the Ekana Cricket Stadium in Lucknow. Chasing a target of 165 runs, Gujarat Titans overhauled the score in 18.4 overs.

**SHAILESH/NET/1047**

**SHUKLA MP-I 13-04-2026**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heat wave conditions at isolated places over Saurashtra and Kutch today. IMD predicted strong surface winds over Haryana, Chandigarh, Delhi, Punjab and West Uttar Pradesh today. Hot and Humid weather conditions are expected over Andhra Pradesh, Coastal Karnataka, Gujarat, Kerala and Mahe, Madhya Maharashtra, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal. The weather agency said that the gradual rise in maximum temperatures over Northwest India by 6 to 8 degree celsius from today till 18th of this month. According to IMD, thunderstorms accompanied by lightning and gusty winds are expected over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura. Similar conditions are also likely to prevail over Arunachal Pradesh, Coastal Karnataka, Kerala and Mahe and South Karnataka.

**AKSHIT/0744**